INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:7(3), July 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

# రైతుల జీవన విధానం – జానపద గేయాలు

*డాక్టర్ లంకిపల్లె జ్యోతీశ్వరనాయుడు*
*తెలుగు అధ్యాపకులు,*
*విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,*
*వెంకటగిరి, తిరుపతి జిల్లా,*

భారతదేశం వ్యవసాయ ప్రధానమైన దేశం. ప్రాచీన కాలం నుండి నేటివరకు ప్రజల ప్రధానవృత్తి వ్యవసాయం. గ్రామాలలో ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం మీద ఆధారపడి ఉంది. వ్యవసాయ దారులు పంటలను పండించకపోతే ప్రపంచానికి ఆహారం ఉండదు. అందువల్ల భారతీయ సమాజంలో వ్యవసాయం ముఖ్యమైనది. అందువలననే నేటికి కూడ 70శాతం మంది ప్రజలు వ్యవసాయంమీద ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ విశిష్టత గురించి పరాశర స్మృతిలో ఒక శ్లోకం ఉంది.

"కృసే రన్యతయో ధర్మోనలభతే కృషితోన్యతా।
న కృషితోన్యత్య యది ధర్మేన కర్షతే॥"

వ్యవసాయంతో సమానం కాగలిగిన మతంకాని ఇతర వృత్తికానిలేదు. చెప్పబడిన పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేస్తే అది కలిగించినంత అభ్యుదయం మరేది కలిగించలేదు అని పైశ్లోకం యొక్క భావం. అందుకే కాబోలు భారతీయ సమాజం వ్యవసాయం విశిష్టమైనదిగా, పవిత్రమైనదిగా భావిస్తున్నది.

జానపదులంటే పల్లె ప్రజలని అర్థం. వారు పాడుకునే పాటలనే జానపదగేయాలు అంటారు. ఈ జానపద గేయం ముఖ్యంగా గేయరూపంలో, భావప్రధానంగా ఉండి ఆశువుగా పుట్టి మౌఖిక ప్రసారంలో వ్యాప్తి చెందేటప్పుడు కొంగొత్త రూపాన్ని సంతరించుకుంటూ రసానందాన్ని కలిగించే కథారహిత కవిత్వం జానపదగేయం అని చెప్పవచ్చు. అందరికి ఆకలి బాధలు తీర్చే రైతన్న నేడు పొలమనే పద్మవ్యూహంలో పడి వాతావరణ మార్పులతో అష్టకష్టాలు పడుతున్నాడు. ఒకసారి అతివృష్టి మరోసారి అనావృష్టితో అతలాకుతలం అవుతున్నాడు. పెరిగిన మందుల ధరలు, విత్తనాల ధరతో పంట పండించడానికి రైతు షావుకారిదగ్గర అప్పుతెస్తే అవి పెరిగి పెరిగి నిప్పై కాలుతుంది. కొద్దో గొప్పో పండిన పంటను అమ్మి షావుకారికి అప్పుకింద కడుతున్నాడు తప్ప రైతుకేమి మిగలడంలేదు. ఈ విషయం గురించి జానపద కవి కింది పాటను సృష్టించినాడు.

"కుప్ప నూర్చినాడమ్మ చందమామ రైతు
అప్పు తీర్చినాడమ్మ చందమామ రైతు
భూసామికి చాకిరిచేసి చందమామ రైతు
షావుకారి చిల్లరకట్టె చందమామరైతు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:7(3), July 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

ఆ........ఆ.......ఓ..........ఓ.......... ॥కుప్ప॥

పనివాళ్ళ బాదరబంధి చందమామరైతు
ప్రభువుల్లో పన్నుల రంధి చందమామరైతు
మేలురకం అమ్ముతుడమ్మ చందమామరైతు
తాలురకం తింటాడమ్మ చందమామరైతు
ఆ........ఆ.......ఓ..........ఓ.......... ॥కుప్ప॥

లోకాన్ని బతికిస్తాడే చందమామరైతు
ప్రజలందరికి తిండిపెడతాడే చందమామ రైతు
వెన్నకన్న మెత్తని వాడే చందమామ రైతు
మంచుకన్న చల్లనివాడే చందమామ రైతు
ఆ........ఆ.......ఓ..........ఓ.......... ॥కుప్ప॥

పై పాటలో రైతు కుప్పనూర్చి పంట అమ్మి భూస్వామికి, షావుకారికి, పనివాళ్ళకి, ప్రభుత్వానికి అందరికి అప్పుతీర్చినాడు. అప్పుకోసం మేలురకం ధాన్యం అమ్మి తాలురకం తాను తింటున్నాడు. ఈ విధంగా ప్రజలందరికి అన్నం పెడుతున్న మంచివాడు రైతు అని చెప్పబడింది.

అనావృష్టికారణంగా పంటలు పండక రైతునేలతల్లికి దూరమవుతున్న విధానాన్ని జానపదకవి ఈ విధంగా చెప్పినాడు.

సిరులనిచ్చె బంగారుతల్లి భూమాతకే దూరమా
బువ్వపెట్టి నన్ను బుజ్జగించేనా అమ్మలాలనకు దూరమా
నేలమ్మ లాలనకు దూరమా

పొట్టచీల్చుకొని పచ్చనిరైతు పెరుగుతుంటే
కంకులు బరువెక్కి నీకు వందన మంటుంటే
ముత్యాలగింజలు కనక వర్షంలా జలజలరాలంగా
నాకు కనుల పండుగాయే
నేలమ్మ ఆ మట్టి పేగు బంధం చెదిరి చెదలు పట్టెనమ్మ, ॥సిరు॥

ఊరు వట్టిపోయే నా బతుకు వలసపోయే
అలసిన చమటలలో నా ఆశలావిరాయే
చినుకులేక పులకించని భూమిగుండె లెండిపోయే
తల్లి వన్నె తగ్గిపోయే
ఓ మాత నీచల్లని వడిలేక కునుకే లేకపోయేనమ్మ ॥సిరు॥

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:7(3), July 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

ప్రాజెక్టు కట్టమంటే ఫ్లైవోవర్ల్ కడుతుండె
పంట కాల్వలు తెమ్మంటే తారురోడ్లను వేస్తుండే
మోడు వారినా బీడు భూమిపై మొక్కలు మొలవాలే
నా ఆశలు పండాలే
భూమాతా నీమట్టిగుండె కదిలి రైతుకు మార్గం చూపంగా ॥సిరు॥

పాడి పంటలతో కలకలలాడే భూమి వర్షాలు సరిగా పడక వట్టిపోయి బీడు భూమిగా మారితే నేలతల్లిని నమ్ముకున్న రైతు భూమిని వదలి వెళ్ళలేక బాధపడుతున్నాడు. ప్రాజెక్టు కడితే భూమి పంటభూమిగా మారితే చూడాలనుకుంటున్నాడు అని జానపద కవి చెప్పినాడు.

నేడు వ్యవసాయ రంగంలో వస్తున్న అనేక కష్టనష్టాలు గురించి రైతు ఎవ్వరకు చెప్పాలో తెలియక బాధపడుతున్నాడు. ఆ విషయం గురించి కవి ఈ విధంగా చెప్పినాడు.

గుండెలోన రగిలిన బాధ కన్నీరై కారుతుంది
కష్టానికి కారకులెవరో తెలుపమని కోరుతుంది
నోరుండి అడగలేదు కాళ్ళుండి కదలలేదు
ఎన్నేండ్ల దుఃఖాన్నైనా ఎదలోనె దాసుకున్న ॥గుండె॥

అమ్మ ఉన్నంతకాలం ఆకలితో సచ్చింది
అయ్య తనువంత జీతం అప్పుకింద గడిచింది
మట్టి గడ్డల మీద తప్పటడుగుల లెక్క
చిన్నతనమంత నాది చీకటిలోనే తెల్లారింది ॥గుండె॥

అనుకోలే నేనెపుడు ఈ రోజులొస్తాయని
బతుకు దెరువు లేకపోయే పూట పస్తుతప్పదాయే
నీతి మాటలతోటి మోసపోయి ఉన్నణ్ని
ఏ సాయమందనోణ్ని దిక్కులేని ఒంటరోణ్ని ॥గుండె॥

పాతకాలం కాదు మారిందన్నారు
ఏమేమి మారిందో ఎక్కడ మారిందో
నావంటి బట్ట మారలే నేనున్న గుడిసె మారలే
దోసుకునే తీరు మారలే మారింది ఏమిటో మరి ॥గుండె॥

అధునీ కరణతోటి వ్యవసాయ మడుగంటే
గిట్టుబాటు ధరలేక రైతుగుండె పగిలి చస్తుంటే
నోరుండి అడగలేదు కాళ్ళుండి కదలలేదు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:7(3), July 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఎన్నేళ్ళ దుఃఖమైన ఎదలోనే దాచుకున్న ॥గుండె॥

పైపాటలో రైతు తన గుండెల్లోని బాధను ఎవ్వరికి చెప్పుకున్న తీరక తనలో తాను కుమిలిపోతున్నట్లుగా జానపద కవి చెప్పినాడు. పంటలు సరిగా పండక పండిన పంటకు సరైన గిట్టుబాటుధర రావడంలేదని వాపోయినాడు.

వ్యవసాయం ఆనాడు, ఈనాడు ప్రధానంగా జూదక్రీడగా కొనసాగుతుంది. ఇందులో లాభం కంటే నష్టాలే ఎక్కువగా వస్తాయి. ఒక బీదరైతు భూస్వామి దగ్గర కొంత పొలాన్ని కౌలుకు తీసుకుని ఆరుగాలాలు శ్రమించి ఏతంతో నీళ్ళుతోడి మంచి పంటలు పండించాడు. పంట మొత్తాన్ని భూస్వామి దౌర్జన్యంగా తీసుకున్నాడు. ఆ రైతుకు తినడానికి ఒక్క మెతుకుకూడా లేదు. అతడు నోరులేని అమాయకుడు. అతని భార్యాబిడ్డలు కూడా అతనికి అతని శ్రమకు తగిన విలువను ఇవ్వకపోగా అతన్ని వదలి వెళ్ళిపోయారు. అలాంటి పరిస్థితులు రైతు దయనీయ జీవితాన్ని జానపద కవి ఈ కింది గేయంలో కంటతడిపెట్టే అంత కరుణ రస భరితంగా చెప్పాడు.

ఏటికేతంబెట్టి ఎయిపుట్లు బండించి
ఎన్నడు మెతుకెరుగరన్నో
నేను గంజిలో మెతుకెరుగనన్నా ॥ఏటి॥

కాల్జేయి కడుక్కొని కట్టమీద కూసుంటే
కాకి దన్ని పాయెరన్నా
కాకిపిల్ల దన్ని పాయెరన్నా ॥ఏటి॥

ఆ పోరుకూ చాల్లేక పొయికాడ కూసుంటే
పోరిదన్ని పాయెరన్నా
పోరితల్లి దన్ని పాయెరన్నా ॥ఏటి॥

చుక్క పొద్దున లేచి బొక్కనెత్తుక పొంగ
బొక్క బోర్లా బడితిరన్నా
నేను పక్కలిరగా బడితిరన్నా ॥ఏటి॥

నాదేటి బతుకాయెరన్నా
నేను నాడె చావకపోతిరన్నా ॥ఏటి॥

పైగేయంలో చెప్పబడిన బీదరైతు ఏటికేతంగట్టి నీరుతోడి అష్టకష్టాలుపడి వెయ్యిపుట్లు ధాన్యాన్ని పండించాడు. భూస్వామి ఆధాన్యమంతా తన పొలంలో పండిందేనని చెప్పి ధాన్యం మొత్తం దౌర్జన్యంగా తీసుకుపోతాడు. దానితో ఆ రైతుకు తినడానికి ఒక్క గింజకూడా లేదు. ఆ రైతు గంజిలో మెతుకెరుగరన్నా అని దీనంగా చెబుతున్నాడు. ఈ గేయంలో చెప్పబడిన కాకి,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:7(3), July 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

కాకిపిల్ల భూస్వామి అని కూతురు, భార్య రైతు అమాయకుడు కావడంచేత అతని భార్య కూతురు కూడ అతన్ని వదిలిపెట్టి వెళ్ళిపోయారు. ఈ విధంగా భూస్వామి చేత ఇంటివారైన పిల్లలచేత ఈసడింపబడిన అతను దైవంచేతకూడా దెబ్బతిన్నాడు. తెల్లవారు జామున ఇంటిదగ్గర నుంచి ఏటి దగ్గరకు బొక్కెనెత్తుకుని పోతుండగా చీకట్లో కిందపడి అతని ప్రక్కటెముకలు విరిగిపోయాయి. ఆ సమయంలో అతన్ని ఆదరించేవారు ఎవరూ లేకపోయారు. అందుకనే ఆ రైతు ఇలా బతికి నన్నాళ్ళు అష్టకష్టాలు పడేకంటే పుట్టిననాడే చనిపోయి ఉంటే ఎంతో బాగుండేదని అతి దీనంగా విలపిస్తున్నాడు.

పై విధంగా వ్యవసాయ రంగంలో రైతుకు సంభవిస్తున్న అనేక కష్టనష్టాలను ఎన్నింటినో జానపదకవులు గేయాలుగా సృష్టించినారు.

## ఆధార గ్రంథాలు

1. తెలుగు జానపద గేయసాహిత్యం – బి.రామరాజు
2. ఆంధ్రుల జానపద విజ్ఞానం – ఆర్.వి.యస్.సుందరం
3. జానపద విజ్ఞాన అధ్యయనం – డా॥జి.యస్. మోహన్.